నరికల్లా ఇల్లు వెతుక్కుంటూ తాశీల్దారు ఇంటిముందు నిలుస్తాడు. లోపలికి వెళ్ళొచ్చాలేదా అని దిక్కులు వెతుక్కుంటూ.

బంట్రోతు కనపడి.

"ఎవరు కావాలి?" అనడుగుతాడు.

"అయ్యగారు కావాలి".... వెంకయ్య!

"అయ్యగారు వన్లో వున్నారు. వచ్చిన పనేమిటో చెప్పు...."

"సాయంగా చెప్పమన్నారండి. ఆలిస్సెమయితే ఈ అరుగు మీద కూకుంటా లెండి...."

"ఏ వూరు మన్ది?"

"ఏ వూరైతేనేం లెండి."

"ఓయ్ మా తిక్కగా వుందే. సాయ్యంగా ఆయనే వత్తాడు కూసో"

బంట్రోతు విసుక్కుంటూ లోపలికి....

కాసేపట్లో అయ్యగారు బయటకొస్తారు ముఖం చిట్లించుకుంటూ.

"ఎవరు నీవు?"

"మాది రావులపాలెం బాబూ. బెమ్మేశ్వరరావుగారు తమకిచ్చి రమ్మని జున్ను పంపారు. మీరూమీరూ తర్వాత మాట్లాడుకుందారన్నారండి....'

ఎవడా బెమ్మేశ్వరరావు - ఏమిటా జున్ను.... జున్నూ మన్నూను....గెటవుట్ వెధవ కరప్షనూ వీళ్ళూను..విలేజ్ ఏసెస్.. గెటవుట్.... ఎవడా బెమ్మేశ్వరరావు-చెప్పసలు....'

వెంకయ్య హడిలిపోయినట్టు నటించి బొడ్లోనుంచి ఓ కాగితం ముక్క తీసిస్తాడు....దాన్లో

'వి. పూర్ణచంద్రరావు. అడ్వకేటు. తాశీల్దారుగారి ఇంటి ప్రక్కన.' అని వుంటుంది....

తాశీల్దారుగారు చదివి, ముఖం పనసకాయలాపెట్టి "ఓ....ఐసీ....ఆ ప్రక్కిల్లు-పో-పో" అని తలుపులు వేసుకుంటాడు.

వెధవ న్యూసెన్సన్నట్లు.

వెంకయ్య బ్రతుకు జీవుడాఅని కర్చుగాని "ఎర"తోనహా రావులపాలెం దారి పడతాడు. ★

# ఫేవరెట్



బండారు హేమమాలిని

"ఛీ! నీవన్నీ వెధవ పేస్తులె" అంటూ విసుక్కుంది వీణ ఆశాని.

"అక్కడికి, నీదిమహా మంచి టేస్టయినట్టు. నువ్వు చెప్పే వాళ్ళందరికంటే వెయ్యిరెట్లు బాగుంటాడు రాజు" - తన బాయ్ ఫ్రెండుని సమర్థిస్తూ అంది ఆశా.

"సరేలే. ఏదో పొడుగ్గా, తెల్లగా ఊగిపోతున్నట్టుండగానే సరా!! ఎవరైనాసరే, రంగు తక్కువైనా, కళ ఉండాలోయ్ మొహంలో. అలా ఉంటేనే నాకు స్మార్ట్‌గా ఉన్నట్టు అనిపిస్తారు." ఎక్కడో ఆలోచిస్తున్నట్లు అంది వీణ.

"ఓహో.... అయితే అలా ఉండేవాళ్ళనెవరినైనా చూపించు చూద్దాం." రాజును గురించి తేలికగా మాట్లాడినందుకు కోపం వచ్చినా, స్నేహితురాలిని ఏమీ అనలేక కోపాన్ని అణుచుకుంటూ అడిగింది ఆశా.

"ఎవరో, ఎందుకూ.... నా ఫేవరెట్‌నే చూపిస్తాను. అహఁ అలా కాదు. నువ్వేకనుక్కోవాలి. అతన్ని చూశాక, నువ్వే ఒప్పుకుంటావ్, ఈ వీణా చెప్పింది కరెక్టని. అతను మనకు రోజూ సరిగ్గా దొండపర్తి నుంచి టి. యస్. యన్. కాలనీకి వెళ్ళే దారిలో కనిపిస్తాడు."

"ఏడ్చినట్టుంది. మనము రోజూ కాలేజీకి వెళ్ళే దారిలో మనము మూర్ఛపోవలసినంత, మెచ్చుకోదగినంత వాళ్ళెవరూ నాకింతవరకు కనిపించలేదు అయినా ఈ రోజు చూస్తాను" అంది వీణ మాటల మీద ఏ మాత్రం నమ్మకములేని ఆశా.

"సరే నువ్వు రెండు రోజుల్లో అతన్ని చూడలేకపోతే, మూడో రోజున నేనే చూపిస్తాను" అంది చిరునవ్వుతో వీణ.

"అయితే నాకు ఇంకా కొంచెం వివరాలు కావాలి. అతను నలుపా? తెలుపా?" తన ఇంటర్వ్యూ మొదలుపెట్టింది ఆశా.

"రెండూ కాదు. మధ్యరకంగా ఉంటాడనే చెప్పొచ్చు."

"ఉంగరాల జుట్టా?" అని అడిగి, వీణ ఆలోచనలో పడటం చూసి- "పోనీ బడాజానా, చోటా జానా?" అని అడిగింది.

"బడాజానే అయ్యుండొచ్చు"

"అయ్యుండొచ్చు ఏమిటే, నీ మొహం రోజూ చూస్తూ"- చిరాకు పడిపోయింది ఆశా.

"ఇదిగో అతను పొడుగా, పొట్టా, ఎలా నడుస్తాడు అని నువ్వడిగితే చెప్పడం కష్టం. ఆ తరువాత నీ ఇష్టం. పోనీ, నేనే నీకు ఒక క్లూ చెప్తాను. అతను నేను చూసినప్పుడల్లా సిగరెట్టు వెలిగించుకుంటూనే కనిపిస్తాడు. బహుశా చైన్ స్మోకర్ అయ్యుండొచ్చు. ఏం షోగ్గా వెలిగించుకుంటాడులే" అంది అందంగా కళ్ళు త్రిప్పుతూ వీణ. పైగా సిగరెట్టు ఒకటా అనుకుంటూ వీణ తన్మయత్వం



వనితా జ్యోతి
సచిత్ర మాసపత్రిక
డాక్టర్ ఆలూరి విజయలక్ష్మిగారి
కొత్త సీరియల్
చైతన్య దీపాలు
1979 ఫిబ్రవరి సంచికతో ప్రారంభం!
72 పేజీలు
వెల 2 రూపాయలు
వనితాలోకానికి వెన్నెలదండ

చూసి ఆశ్చర్యపడిపోయింది ఆశా ఈ అందాల బాలను అంతగా ఆకర్షించిన అదృష్టవంతుడు ఎవరా అనుకొంటూ

ఆ రోజు. ఆ తరువాత రెండు రోజులు ఆ ఫలానా వీణ ఫేవరెట్ కోసంచూసి వేసారి పోయిన ఆశా మూడో రోజు వీణ చూపించిన తని వేపు కొంచెం పేపు నిర్ఘాంత పోయి చూసి "అవునే వీణా. నీది చాలా మంచి టేస్టు" అంటూ ఒప్పేసుకుంది అతను చక్కగా తెల్ల షర్టులో సిగరెటు వెలిగించుకుంటూ చూడ ముచ్చటగా రోజూ వీణ. ఆశలకి కనిపిస్తూనే ఉన్నాడు 'చార్మినార్ సిగరెట్ కంపెనీవాళ్ళ ఎడ్వర్టయిజ్ మెంట్ బోర్డులో!'


అలహాబాద్ బ్యాంక్‌లో నా డబల్ డిపాజిట్
రెండింతల లాభాన్ని ఇస్తుంది

అంటే నా డబ్బు రెండు
విధాలుగా పెరుగుతుంది:



అది నిజం, అలహాబాద్ బ్యాంక్ యొక్క డబల్ డిపాజిట్ రెండింతల లాభాన్ని కల్గిస్తుంది. నేను చాల వడ్డీని సంపాదించాను. ప్రతి క్వార్టరు యొక్క వడ్డీ నా అసలు మొత్తానికి కలుపబడుతుంది. అందువలన రాబోయే క్వార్టరులో ఎక్కువ డబ్బుపై వడ్డీ కట్టబడుతుంది.

మరియు నేను 8 సం॥లకు డిపాజిట్ చేసినట్లయితే నా అసలు మొత్తం రెండింతలుకు పైగా అవుతుంది.

★ డిపాజిట్ చేయడానికి గరిష్ఠ పరిమితి 10 సం॥లు, 1000 రూ లగుణకాల్లో
★ బ్యాంక్ డిపాజిట్‌పై మరియు నిర్ధారిత పెట్టుబడులతో సహా వచ్చే వడ్డీ సం॥ రూ 3000 దా॥న ఆదాయపన్నునుండి మినహాయింపు.
★ మరియు బ్యాంక్ డిపాజిట్లు, నిర్ధారిత పెట్టుబడులు రూ 1,50,000 వరకు సంపద పన్నునుండి మినహాయింపు.
★ ప్రతి సం॥ ఆర్జించిన వడ్డీకి సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది.

అలహాబాద్ బ్యాంక్‌ను మీ పొదుపు మొత్తాలను రెండింతల లాభంగా మార్చనివ్వండి. వివరాలకొరకు దగ్గరలోనున్న బ్రాంచిని దర్శించండి.

అలహాబాద్ బ్యాంక్
మీ స్వంత బ్యాంకు
(గవర్నమెంటు ఆఫ్ ఇండియావారి సంస్థ)